17వ
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
ఆదివారం,21 ఏప్రిల్ 2024


## మాగంటి బాబుతో పుట్టా మహేష్,చింతమనేని భేటీ



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఏలూరులో మాజీ పార్లమెంట్ సభ్యులు మాగంటి వెంకటేశ్వర రావు(బాబు)ని,కుటుంబ సభ్యులను శనివారం ఆర్ఆర్ పేటలో ఆయన గృహంలో తెలుగుదేశం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఏలూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్, దెందులూరు నియోజకవర్గం ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి చింతమనేని ప్రభాకర్‌తో కలిసి ఎన్నికల్లో తగిన సహకారం అందించాలని మాగంటి బాబును కోరారు.

## 11 మంది వాలంటీర్ల రాజీనామా

### ఆళ్ల నానికి మద్దతు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** 7వ డివిజన్, 53 సచివాలయంలో పనిచేస్తున్న 11 మంది వాలంటీర్‌లు స్వచ్ఛం దంగారా జీనా మాసమర్పిం చీ,ఎమ్. ఎల్.ఏ.క్యాంప్ కార్యాలయం లో ఆళ్ల నాని కలసి తమ రాజీనామా విషయం తెలిపారు. ఈ ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి మద్దతుగా పనిచేస్తామని వివరించారు. రానున్న జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో వాలంటీర్ వ్యవస్థ పునరుద్ధరించి,వారికీ మెరుగైన భవిష్యత్తు కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేసారని,వాలంటీర్లకు ఉజ్వల భవిష్యత్ వస్తుందని ఆళ్ల నాని అన్నారు.

# అవకాశవాదులను తరిమికొట్టండి

## డిప్యూటీ సీఎం కొట్టు పిలుపు



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** నిలువెల్లా స్వార్థంతో అధికారాన్ని అడ్డం పెట్టుకుని దోచుకోవడమే ధ్యేయంగారంగులుమారుస్తున్న అవకాశ వాదులను తరిమి తరిమి కొట్టాలని డిప్యూటీ సీఎం,వైఎస్ఆర్సిపి తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి కొట్టు సత్యనారాయణ పిలుపునిచ్చారు. స్థానిక వీకర్స్ కాలనీ అబ్బులు కొట్టు సెంటర్లో శనివారం స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడారు. కొంతమంది స్వార్థపరులు ఏదో ఆశించి నెరవేరకపోవడంతో రంగులు మారుస్తున్నారని విమర్శించారు. ఇంతవరకు తనను ఉపయోగించుకుని అధికారాన్ని అడ్డం పెట్టుకుని అనేక పనులు చేయించుకుని నేడువారిస్వార్థబుద్ధినిబయట పెట్టుకుంటు న్నారన్నారు. అలాంటివారికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. 2004లో తాను ఎమ్మెల్యే కావడానికి ముందు వీకర్స్ కాలనీ ఎలా ఉండేదో ఒక్కసారి గుర్తు చేసుకోవాలన్నారు.ఒకే పార్టీలో నాలుగైదు సార్లు పార్టీలు మార్చి బ్లాక్ మెయిల్ చేసి పబ్బం గడుపుకునే ఈ వార్డుకు చెందిన ఒక వ్యక్తి ఇటీవల మళ్లీ రంగు మార్చి తన కుటిల బుద్ధిని ప్రదర్శించాడని ధ్వజమెత్తారు. అవతల బేరం కుదుర్చుకుని దూకేసాడని ఆరోపించారు. ఐదేళ్లు చైర్మన్ గా ఉన్న తన ప్రత్యర్థి మూడో వార్డుకి ఏం చేశాడో చెప్పాలని మంత్రి కొట్టు డిమాండ్ చేశారు. రౌడీయిజానికి గుండాయిజానికి ఓట్లు వేయాలాఅంటూకొట్టు సత్య నారాయణ నిలదీశారు. ఏపీ స్టేట్ ఆక్వా డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ వడ్డి రఘురాం నాయుడు మాట్లాడుతూ జగనన్న పథకాలే శ్రీరామరక్ష అనిపేర్కొన్నారు.జంప్ జిలానీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో టౌన్ మహిళా ప్రెసిడెంట్ బోనం విజయనిర్మల, సీనియర్ నాయకులు కొలుకులూరి ధర్మరాజు, కొట్టు బాల రాజేష్‌లుమాట్లాడారు.ఈకార్యక్రమంలోటౌన్‌పార్టీ ప్రెసిడెంట్ గుండుబోగుల నాగు, కొట్టువిశాల్, టౌన్ యూత్ ప్రెసిడెంట్ చిటకన ప్రసాద్, వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు తెన్నేటి జగ్జీవన్, విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ ప్రత్యేక ఆహ్వానితులు చెన్న జనార్దన్ రావు, దృశ్యకళలకార్పొరేషన్‌స్టేట్ డైరెక్టర్ మానికొండ వెంకటేశ్వరరావు, టిఎల్ఎఫ్ ప్రెసిడెంట్ బోలెం రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నేటి వరకు 24 నామినేషన్లు స్వీకరణ

-నామినేషన్ల 3వ రోజు అసెంబ్లీకి 9నామినేషన్లు
-జిల్లా ఎన్నికల అధికారి,
జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్



**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాలో మే 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో పోటీ చేసేందుకు నేటి వరకు 24 నామినేషన్లు దాఖలు అయ్యాయని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. శనివారం ఏలూరు పార్లమెంట్‌నియోజకవర్గానికిఏవిధమైన నామినేషన్లు దాఖలు కాలేదని, ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలకు 9దాఖలు అయ్యాయన్నారు. ఉంగుటూరు అసెంబ్లీ నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థి పుట్టా కుమార్,ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గానికి జై భరత్ నేషనల్ పార్టీ అభ్యర్థిగా ములగల జోషిల,కైకలూరు నియోజకవర్గానికి అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా లావేటి వీర శివాజీ నామినేషన్ ఆయా రిటర్నింగ్ అధికారులకు దాఖలు చేశారు. నూజివీడు నియోజకవర్గానికి రిఫార్మ్స్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ అభ్యర్థిగా పాము రవీంద్రనాథ్, ఇండిపెండెంట్‌అభ్యర్థిగాముద్దరబోయిన వెంకటేశ్వర రావులు,పోలవరం నియోజకవర్గానికి గోండ్వానా దండకారణ్య పార్టీ అభ్యర్థిగా మడకం వెంకటేశ్వరరావు, చింతలపూడి నియోజకవర్గానికి వైఎస్ఆర్‌సిపి పార్టీ అభ్యర్థులుగాకంభం విజయరాజు,కంభం సామ్యూల్ ప్రణయ్ తేజ, ఇండిపెండెంట్ అభ్యర్థిగా దుర్గారావు వెంప నామినేషన్లు సంబంధింత రిటర్నింగ్ అధికారులకు దాఖలు చేశారు. దెందులూరు నియోజకవర్గంలో శనివారం నామినేషన్లు దాఖలు కాలేదు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఇఎస్ఎంఎస్ కింద చేబట్టిన సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ ద్వారా ఎన్నికలు కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకూ జిల్లా వ్యాప్తంగా మొత్తంగా రూ.13.45 కోట్ల విలువైన నగదు,బంగారం,మద్యం,ఇతర వస్తువులు సీజ్ చేశామన్నారు.

## టిడిపిలో చేరిన వైసిపి నేత భరత్ భూషణ్



**దెందులూరు,మేజర్‌న్యూస్:** నామినేషన్ వేసిన 24గంటల్లోపే దెందులూరులో వైసిపికి భారీ ఎదురుదెబ్బ తగిలింది. వైసిపి ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి సోదరుడు భరత్ భూషణ్ టిడిపి అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ సమక్షంలో టిడిపిలో చేరారు. చల్లగొల్ల భరత్ భూషణ్ కి దుగ్గిరాలలో జరిగిన కార్యక్రమంలో పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. బాబు సూపర్ 6 పథకాలు నచ్చి, దెందులూరు అభివృద్ధి కోరుతూ పెదవేగి మండలం అమ్మపాలెం గ్రామానికి చెందిన దాదాపు 15కుటుంబాలు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పెదవేగి మండల పార్టీ అధ్యక్షులు బొప్పన సుధా,సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ మంచినేని శ్రీనివాస్,సహ పలువురు నాయకులు పాల్గొన్నారు.



## చంద్రబాబు 75 వ జన్మదిన వేడుకలు



**కలిదిండి,మేజర్‌న్యూస్ :** కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో తెలుగుదేశంపార్టీజాతీయఅధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ.జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్‌కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మట్టగుంట గ్రామంలో నిర్వహించారు.అనంతరంఅంద్రాజు శ్రీనివాసరావుమాట్లాడుతూ చంద్రబాబు నాయుడు45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా 20 సంవత్సరాలు ప్రతిపక్ష నేతగా రాష్ట్రప్రజల కోసం నిరంతరంపని చేసిన నాయకుడు చంద్రబాబునాయుడుఅని తెలియజేశారు. కూటమి అభ్యర్థులను గెలిపించి చంద్రబాబు నాయుడుకి గిఫ్టుగా ఇవ్వాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని, కైకలూరు ఉమ్మడి అభ్యర్థి కామినేని శ్రీనివాసన్ అత్యంత మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉప సర్పంచ్ కోకా తాతయ్య, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు కోపనాతి వెంకటేశ్వరరావు, బూత్ కన్వీనర్ తిరుమల శెట్టి ఈశ్వర పరశు రాముడు,కోపనాతివిష్ణు,వాతాడిరాంబాబు,తిరుమలశెట్టి రమేష్, మోకాహరికృష్ణ,దుర్గాప్రసాద్,వీరాంజనేయులు పాల్గొన్నారు.

## చింతలపూడి వైసిపి అభ్యర్థి విజయరాజు నామినేషన్

-ఎంపీ కోటగిరి,ఎంపీ
అభ్యర్థి కారుమూరి సునీల్ హాజరు

**చింతలపూడి,మేజర్‌న్యూస్:.** దెందులూరు,చింతలపూడి వైఎస్ఆర్సిపి నియోజకవర్గ అభ్యర్థిగా కె.విజయరాజు శనివారం నామినేషన్ దాఖలు చేశారు. ఏలూరు ఎంపీకోటగిరిశ్రీధర్ఏలూరు వైఎస్ఆర్సిపి ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ చింతలపూడి ఏఎంసీ చైర్పర్సన్ జానకి రెడ్డి మాజీ ఎఎంసి చైర్మన్ అశోక్,దెందులూరు జడ్పిటిసి నిట్టా లీలనవాకాంతంగంగరాజు నియో జకవర్గంలో ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. విజయరాజు తననామినేషన్ను తాసిల్దార్‌కార్యాలయంలో రిటర్నింగ్ ఆఫీసర్‌కుకె. అద్దయ్యకుఅ ందజేశారు.ఈసందర్భంగా చింతలపూడి లో భారీర్యాలీని విజయరాజు పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించారు.

## నర్సాపురం ఎంపి స్థానానికి 6గురు,7అసెంబ్లీ సీట్లకు 25 నామినేషన్లు



భీమవరం,మేజర్ న్యూస్: 3వ రోజు నామినేషన్ ప్రక్రియలో భాగంగా శనివారం నరసాపురం పార్లమెంటు నియోజకవర్గానికి జై భీమ్ రావు భారత్ పార్టీ అభ్యర్థిగా తణుకు కు చెందిన ఓలేటి నాగేంద్ర కృష్ణ ఒక సెట్ నామినేషన్ దాఖలుచేసినట్టునరసాపురంపార్లమెంటరీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారి,జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ తెలిపారు. ఓలేటి నాగేంద్ర కృష్ణ నామినేషన్ పత్రాన్ని నరసాపురం పార్లమెంటరీ నియోజకవర్గం సహాయ రిటర్నింగు అధికారి,జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయ భాస్కర రావు స్వీకరించడం జరిగింది. జిల్లాలోని 7నియోజకవర్గాల్లో పాలకొల్లు నియోజకవర్గానికి ఒక అభ్యర్థి,తాడేపల్లిగూడెం నియోజకవర్గానికిఒకఅభ్యర్థి,తణుకు నియోజక వర్గానికి ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ పత్రాలను దాఖలు చేయగా, భీమవరం,నరసాపురం,ఆచంట,ఉండినియోజకవర్గాల్లోఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ (ఏప్రిల్ 18) ప్రారంభమైననాటి నుండి పార్లమెంటు నియోజకవర్గానికి శనివారంతో కలిపి మొత్తం 6గురు అభ్యర్థులు 8సెట్లు నామినేషన్లను దాఖలు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 7అసెంబ్లీ నియోజకవర్గాల్లో గురువారం నుండి శనివారం వరకు 25మంది అభ్యర్థులు ఆయా నియోజకవర్గాల రిటర్నింగు అధికారులవద్దనామినేషన్లనుదాఖలుచేయడం జరిగింద న్నారు. శనివారం పాలకొల్లు నియోజవర్గానికి పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరఫున పోలిశెట్టి శివ కృష్ణ 1సెట్టు నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. తాడేపల్లిగూడెం నియోజకవర్గానికి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎ) పార్టీ తరఫున మరపట్ల రాజు 1 సెట్ నామినేషన్ దాఖలు చేశారు. తణుకు నియోజకవర్గానికి స్వతంత్ర అభ్యర్థులుగా సజ్జ మురళీకృష్ణ, పుప్పల కుమారి ఒక్కొక్క సెట్ చొప్పున నామినేషన్లను దాఖలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టరు,జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ తెలిపారు.

# నేడు పవన్ కళ్యాణ్ బహిరంగ సభ



**నర్సాపురం,మేజర్‌న్యూస్:** స్థానిక అంబేద్కర్ సెంటర్లో నిర్వహించే ఆదివారం నిర్వహించేపవన్ కళ్యాణ్ బహిరంగ సభను జయప్రదం చేయాలని జనసేన పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ కోరారు. శనివారంస్థానిక జనసేన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 22వ తేదీ సోమవారం నామినేషన్ వేనున్నట్లు ఆయన తెలిపారు.
నియోజకవర్గంలో మూడు పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా తనకు అవకాశం వచ్చిందని అన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో కూల్చివేతలతో ప్రారంభమైన జగన్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందని విమర్శించారు.నరసాపురం నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు.ప్రధానంగాత్రాగునీరు,రోడ్లు నియోజకవర్గంలో పెద్ద సమస్యగా మారింది అన్నారు.ముఖ్యమంత్రి జగన్ నర్సాపూర్ పర్యటన సందర్భంగా 3,300 కోట్లతో శంకుస్థాపన చేసిన పనులు ఏ ఒక్కటి నేటికీ పూర్తి కాలేదు అన్నారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని నాయకర్ హామీ ఇచ్చారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, బిజెపి కన్వీనర్ మేకల సతీష్ లు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్లిన కూటమి అభ్యర్థి నాయకర్ ను గెలిపించడానికి ప్రజలు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు అన్నారు. గత ఐదు సంవత్సరాలు కాలంలో అన్ని రకాల రైతంగం తీవ్రంగా నష్టపోయారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలను వైసిపి ప్రభుత్వం మోసం చేసింది అన్నారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రం 10 సంవత్సరాల వెనక్కి వెళ్లిందని వారు గుర్తుచేశారు. రాష్ట్ర ప్రజలు సస్యశ్యామలంగా ఉండాలంటే తక్షణం జగన్ను గద్దె దించాలని వారు పిలుపునిచ్చారు.అనంతరం మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పుట్టినరోజును పురస్కరిం చుకుని భారీ కేక్ కట్ చేశారు. సమావేశంలో కూటమి నాయకులు జక్కం బాబ్జి,కలవకొలను తాతాజీ, కోటిపల్లి వెంకటేశ్వరరావు,వర్ధనపు ప్రసాద్,వలవలనాని,జక్కం శ్రీమన్నా రాయణ, కొప్పాడ రవి,కొల్లు పెద్దిరాజు,గంటకృష్ణ,కంచర్ల నాగేశ్వరావు, పోలిశెట్టి నళిని తదితరులు పాల్గొన్నారు.

# జగన్ సంక్షేమ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వండి



**కుక్కునూరు.మేజర్‌న్యూస్:** వింజరం పంచాయితీ పరిధిలో వైస్ ఎంపీపీ.1 తాండ్ర రాజేష్ గ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, తెల్లం రాజ్యాలక్ష్మి కి గిరిజన కురకొమ్ము కళనృత్యాలతో, డప్పు వాయిద్యాలతో, డీజే సౌండ్స్ తో, పూలవర్షం కురిపించి జై తెల్లం రాజ్యలక్ష్మి అంటూ ఘనస్వాగతం పలికారు.అనంతరం వారు భారీ బైక్ ర్యాలీ మధ్య, జనసందో హంతో, రోడ్లు అన్ని కిక్కిరిసిపోయేవిధంగా ప్రచారరాధంతో రోడ్డుషో నిర్వహించి ప్రతిఇంటికి వెళ్లి అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ప్రచారం నిర్వహించారు.అనంతరం జగనన్న ఐదేళ్ళ పాలనలో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం ప్రతి గడపకు చేసిన మేలును, మంచిని వివరించిమరొక్కసారిరాజ్యలక్ష్మిబాలరాజును ఆశ్వీర్వదించాలని కోరారు.ఈసందర్భంగా ఎమ్మెల్యేదంపతులుమాట్లాడుతూ గడప,గడప కు సంక్షేమ పాలన అందాలి అంటే మరోసారి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి చేసుకోవాలని, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. జగన్ మోహన్ రెడ్డిప్రభుత్వం మనందరి ప్రభుత్వం అధికారం చేప్పట్టిన తరవాత బీద, బడుగు, బలహీన, అణగారిన వర్గాల ప్రజాలకు అందించిన సంక్షేమాన్ని ప్రతి గడపకు విరివిగా తీసుకెళ్లాలి అని చూసించారు.వైసీపీ ప్రభుత్వం జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తరవాత కులం, మతం, పార్టీలు, రాజకీయాలు చెయ్యకుండా 130 సార్లు బటన్ నొక్కి సంక్షేమ పాలను అందించారు అని అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లోఎమ్మెల్యేగా రాజ్యలక్ష్మి, ఎంపీగా కారుమూరి సునీల్ కుమార్‌ని గెలిపించాలి అని అన్నారు.ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేసి జగనన్నను మరోసారిముఖ్యమంత్రిని చేసుకునేందుకు సైనికుల్లా పనిచేద్దామని, అన్ని వర్గాలకు మేలు చేసిన జగనన్నను రాబోయే ఎన్నికలలో మళ్ళీగెలిపించగలిగితే ఇప్పుడు ఇచ్చే సంక్షేమ పథకాలకంటే మెరుగైన ఫలాలను అందిస్తారు అని అన్నారు.జగనన్న చేసిన సంక్షేమం, అభివృద్ధిని చూసిగ్రామాల్లోప్రజలునీరాజనం పలుకుతు న్నారని, రానున్న ఎన్నికలలో తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని మీ అందరి సహకారంతో మరింత అభివృద్ధి చేస్తానుఅని తెలియ చేసారు .ఈకార్యక్రమంలోమండలపార్టీఅధ్యక్షులుకుచర్లపాటి నర్సింహారాజు, ఎంపీపీ చేబ్రోలు గీతవాణి, జడ్పీటీసీ కుంజ నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ.1 తాండ్ర రాజేష్, వైస్ ఎంపీపీ.2 గాడిద రామచంద్ర,వింజరం సర్పంచ్ జగిడి బాలరాజు, రాయి సత్యనారాయణ కుక్కునూరు సర్పంచ్ రావు మీనా వినోద్, ఏఎంసి డైరెక్టర్ గంగులా రమణారెడ్డి, ఛీరవల్లి పంచాయితీ కన్వీనర్ గంజి రాజేష్, ధామరచర్ల పంచాయితీ కన్వీనర్ గుర్రంరమేష్, యూత్ అధ్యక్షుడులు రాయి రవీంద్రకుమార్, ఎంపీటీసీ లు, సర్పంచులు, వార్డ్ మెంబర్లు, మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనల మేరకు అభ్యర్థుల ఖర్చులు నమోదు

-క్షేత్ర స్థాయిలో తనిఖీలు ముమ్మరం చేయాలి
-ఎన్నికల వ్యయ పరిశీలకులు భూటియా,
మధుకర్,కీర్తి నారాయణ్



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ఖర్చును ఎన్నికల కమిషన్ జారీ చేసిన నియమ నిబంధనలు మేరకు నమోదు చేయాలనీ జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు షెరింగ్ జొర్డెన్ భూటియా, మేశ్రమ్ గౌరవ్ మధుకర్, పి.కీర్తి నారాయణ్ అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అభ్యర్థుల ఎన్నికల వ్యయ నమోదుపై అధికారులతో జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల వ్యయం నమోదు చేసే విధానంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.
అభ్యర్థుల ఎన్నికల వ్యయం లెక్కింపు విధానంపై అధికారులు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధన మేరకు గరిష్ట పరిమితికి మించి ఖర్చు చేస్తే అనర్హులవుతారని,ఎన్నికల కమిషన్ జారీ చేసిన నిబంధనల ప్రకారం వ్యయాలను రిజిస్టర్లలో నమోదు చేసి, రోజూ వారీ నివేదికను సంబంధిత రిటర్నింగ్ అధికారులకు అదే రోజు అందించాలన్నారు. జిల్లాలో మద్యంఅక్రమరవాణాను నియంత్రించా లన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ స్వరూపరాణి ,స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ నక్కా సూర్య చంద్రరావు,డిపిఓ తూతిక శ్రీనివాస్ విశ్వనాధ్,జిల్లా పరిషత్ సీఈఓ కె.సుబ్బారావు,ఉప రవాణా కమీషనర్ ఎస్.శాంతి కుమారి,ఎక్సయిజ్‌శాఖ సూపరింటెం డెంట్ ఆర్.ఎస్. కుమరేశ్వరన్, ఇన్‌కంటాక్స్ అధికారి ఎన్ .కుమార్ మంగళ, అసిస్టెంట్ ట్రెజరీ అధికారి పి.పార్వతి,డా.మోతె రమేష్, ప్రభృతులు పాల్గొన్నారు.

# వైసీపీకి గట్టి షాక్

1000 మందితో జనసేనలో చేరిన ఆర్యవైశ్య నేత 'మారం'



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెంలో వైసీపీకి గట్టి షాక్ తగిలింది. మాజీ కౌన్సిలర్ ఆర్యవైశ్య సంఘ గౌరవ అధ్యక్షులు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు మారం వెంకటేశ్వరరావు సుమారు వెయ్యి మంది ఆర్య వైశ్యులు ఇతర స్నేహితులు 31వ వార్డు ప్రజలు వైయస్సార్సీపీకి రాజీనామా చేసి జనసేన కండువా కప్పుకున్నారు. తొలుత ఎస్వీఆర్ సర్కిల్ నుండి భారీ ఊరేగింపుగా ఎం.వి.ఆర్ రెసిడెన్సి వరకు భారీర్యాలీ నిర్వహించారు. తదనంతరం ఎంవిఆర్ రెసిడెన్సి వద్ద ఏర్పాటుచేసిన సభలో పలువురు వక్తలు మాట్లాడారు. ప్రస్తుతం వ్యాపారస్తుల మీద ఆర్యవైశ్యుల మీద జరుగుతున్న దాడులు బెదిరింపులు ఇక కొనసాగితే ఊరుకునేది లేదని మారం వెంకటేశ్వరరావు పరోక్షంగా అధినేత కొట్టుకు సవాలు విసిరారు. ఇన్నాళ్లు ఒక ఎత్తుగా నడిచిన తీరుని ఇప్పుడు నడిచే తీరని ప్రజలు గుర్తించాలని ఆయన అన్నారు. కోట్లాది విలువచేసే భవనాలను కూల్చివేసింది మీరు కాదా? నూతన భవన నిర్మాణాలు నిర్మించిన వ్యాపారం భవన నిర్మాణాలు చేపట్టిన టాక్సు వసూలు చేసిన సంగతి అందరికీ తెలుసు ఇకపై ఇటువంటి దోపిడీ సాగదని మీకంటే పెద్ద రౌడీ ఎవరూ లేరంటూ ఘాటుగా మారం విమర్శించారు. ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ జనసేన కండువా కప్పుకున్న ప్రతి ఒక్కరికి ఫోన్లో బెదిరింపులు వస్తున్నాయని నిన్న మొన్నటి వరకు పక్కన ఉన్న వారిని మంచిగా చూసి ఇప్పుడు పార్టీ మారిన వారినిఅసభ్యంగా మాట్లాడడం తగదని కొట్టు కు హితవు పలికారు.

# వార్డుల్లో ఊపందుకున్న కూటమి ప్రచారం



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** స్థానిక 15వ వార్డులో చుక్కా కన్నమనాయుడు ఆధ్వర్యంలో శనివారం కూటమి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం కూటమి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్, తెలుగుదేశం నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి బీజేపీ నాయకులు రాష్ట్ర పరిస్థితులను అధికార పార్టీ ఆగడాలను ప్రజలకు తెలియజేశారు. రానున్న కాలంలో ప్రజలకు మంచి జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న దోపిడీని ఆపుతామని కూటమి అభ్యర్థి అన్నారు.

# రోడ్డు ప్రమాదానికి గురైన స్వతంత్ర అభ్యర్థి శ్రీనివాస్



**టి.నర్సాపురం,మేజర్న్యూస్:** గత రాత్రి టి.నర్సాపురం మండలం బొర్రంపాలెంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో విద్యార్థి నాయకుడు,ఏలూరు పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. తన సొంత పనులపై వెళ్లి వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో నుదుటిపై ఎడమ కన్ను భాగంలో స్వల్ప గాయాలయ్యి నాసిక రంధ్రాల నుండి రక్తస్రావం జరిగిందని సమాచారం. ప్రస్తుతం తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.

# పోరాట యోధులను గెలిపించండి





**ఏలూరు,మేజర్న్యూస్:** రాష్ట్రాన్ని, దేశాన్ని కాపాడుకోవాలంటే త్యాగాల చరిత్ర కలిగిన పోరాట యోధులైన కమ్యూనిస్టులకు ఓటు వేసి గెలిపించాలని, ఇండియా కూటమి అభ్యర్థులను చట్ట సభలకు పంపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్,ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,కాంగ్రెస్ పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్షులు రాజనాల రామమోహనరావు పిలుపునిచ్చారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరంలోని స్థానిక 16వ డివిజన్ అరుంధతి పేట సిపిఐ స్తూపం వద్ద నుండి ప్రచారం జరిగింది. ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్య మాట్లాడుతూ తనను పార్లమెంటుకు గెలిపించి పంపితే తొలి సంతకం ప్రత్యేక హెూదా, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, నిర్వాసితుల సమస్య పరిష్కారానికి చేస్తానని హామీ ఇచ్చారు. ఏలూరు అసెంబ్లీ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నగరంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కారం చేస్తానన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు, కొండేటి బేబి, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ యామిని,ఏఐటీయూసీ ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే,సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, సహాయ కార్యదర్శి కురెళ్ల ప్రసాద్, కొల్లూరి సుధారాణి, అడ్డగర్ల లక్ష్మీ ఇందిర, తెర్లాపు శ్రీను, మావూరి విజయ, గొర్లి స్వాతి, లక్ష్మి, ఉప్పులూరి రవి, కొండేటి రాంబాబు, మేరీ, విక్రమ్, ఉప్పులూరి కేశవ, భవాని, సిపిఎం నగర కార్యదర్శి పి కిషోర్, జగన్నాథం, ఇస్సాకు, శారద, దండు బోయిన చంద్రశేఖర్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సీఎం వైయస్ జగన్‌తో పార్టీ నేత 'తేతలి' భేటీ



**పెనుమంట్ర,మేజర్న్యూస్ :** ఆచంట నియోజకవర్గం శాసన సభ సభ్యులు చెరుకు వాడ శ్రీ రంగనాధ రాజు ద్వారా ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డిని పెనుమంట్ర వైస్సార్సీపీ గ్రామ అధ్యక్షులు తేతలి సుధీర్ రెడ్డి గురువారం తణుకులో కలిసారు.మళ్ళీ భారీ మెజారిటీతో వైసీపీ ప్రభుత్వం వస్తుందని,ఎమ్మెల్యే శ్రీ రంగనాథరాజు రంగనాధ రాజు నెగ్గడం ఖాయం అని అన్నారు. ఆయన చేసిన అభివృద్ధి పనులే ఆయనను గెలిపిస్తాయని అని అన్నారు.

## స్వతంత్ర అభ్యర్థి పుట్టా కుమార్ నామినేషన్



**ఉంగుటూరు,మేజర్న్యూస్:** ఉంగుటూరు అసెంబ్లీ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థిగా పుట్టా కుమార్ శనివారం ఉంగుటూరు రిటర్నింగ్ అధికారి ఎన్ఎస్‌కె ఖాజావలికి నామినేషన్ పత్రాన్ని అందజేశారు.

## గ్రామ దేవత ఆశీస్సులతో ముదునూరి ప్రచారం



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** గ్రామ దేవత పుంతల ముసలమ్మతల్లి ఆశీస్సులతో వేములదీవి వెస్ట్ సరుదుకొడపలో కాంగ్రెస్ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజుప్రజాశీర్వాద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శనివారం జరిగిన కార్యక్రమంలో ప్రజలందరికీ అందించే సంక్షేమ పథకాలను చూసి ఓటేయండిఅంటూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమణి నాగరాజు,వైస్ ఎంపీపీఉంగరాల రమేష్ నాయుడు,తిరుమణి రామకృష్ణంరాజు,పలువురు సర్పంచులు ,ఎంపీటీసీలు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు




**ఏలూరు,మేజర్న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి, తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు75వ జన్మదిన వేడుక టిడిపి రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు క్యాంప్ కార్యాలయం నందు కార్యకర్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఐసీఎం పాస్టర్ యోబు ప్రార్థన చేయగా అనంతరం శాస్త్రి కాలనీలో కనకదుర్గమ్మ ఆలయంలో పూజలు నిర్వహించారు.అనంతరం 5వ డివిజన్ లంబాడి పేట నందు ఇంటింటికి తిరిగి సైకిల్ గుర్తుకు ఓటేసి నవ్యాంధ్ర నిర్మాత చంద్రబాబు నాయుడుని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని, ఎంపీ అభ్యర్థి పుట్ట మహేష్ కుమార్ యాదవ్,ఎమ్మెల్యే అభ్యర్థి బడేటి రాధాకృష్ణయ్య (చంటి)ని అఖండ విజయంతో గెలిపించాలని ఆంజనేయులు కోరారు.ఈ కార్యక్రమంలో తెదేపా వాణిజ్య విభాగం నాయకులు పరసా రాంబాబు, కంపా విటల్, మాఊరి గంగాధర్ రావు, ప్రసాద్, నల్లమాటి వెంకటలక్ష్మి, పరస ప్రసాద్, రవి కిషోర్ పాల్గొన్నారు.

## మూడవ రోజు నామినేషన్ల లేవు

### ఆర్డీవో అచ్యుత అంబరీష్



**నరసాపురం,మేజర్న్యూస్:** నర్సాపురం అసెంబ్లీ నియోజక వర్గానికి మూడవ రోజు నామినేషన్లు ఎవ్వరు దాఖలు చేసుకోలేదని ఆర్డీవో, ఆర్వో యం. అచ్యుత అంబరీష్‌తెలిపారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేసి వివరాలు వెల్లడించారు.

## 41 మంది వాలంటీర్ల రాజీనామా

**నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్ :** మండలంలోని వేములదీవి, ధర్మ రేవు, పసలదీవి, లిఖితపూడి, సీతారాంపురం తదితర గ్రామాలోని 41 మంది వాలంటీర్లు రాజీనామాలు చేసినట్లు ఎంపీడీవో ఎంవి రమణారావు తెలిపారు. రాజీనామాలను సంబంధిత గ్రామ కార్యదర్శుల పరిశీలనానంతరం ఆమోదించినట్లు ఆయన తెలిపారు. వ్యక్తిగత కారణాలవల్ల వీరంతా రాజీనామాలు చేస్తున్న ట్లు పేర్కొన్నట్లు ఎంపీడీవో తెలిపారు.

## దెందులూరు అసెంబ్లీకి నామినేషన్లు నిల్

**దెందులూరు,మేజర్న్యూస్:** దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గం దెందులూరు నందు 3వ రోజు శనివారం నామినేషన్లు ఎవరూ దాఖలు చేసివుండలేదని దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గం ,జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి తెలిపారు. నియోజవర్గంలో శుక్రవారం అబ్బయ్య చౌదరి కొఠారు (తండ్రి) రామచంద్రరావు, వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ తరుపున 2 సెట్లు నామినేషను దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారి బి.లావణ్యవేణి తెలిపారు. అదే విధంగా గురువారం ఆలపాటి నరసింహామూర్తి (తండ్రి) శ్రీ రామమూర్తి,ముందూరు గ్రామము, పెదవేగి మండలం వారు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరుపున దాఖలు చేయగా ఇప్పటి వరకు మొత్తం 3 నామినేషన్‌లు ఇద్దరు అభ్యర్థులు దాఖలు చేసినట్లు వివరించారు.

## ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి



**కుక్కునూరు మేజర్ న్యూస్:** బిజెపి మతోన్మాద కార్పొరేట్ విధానాల నుండి దేశాన్ని రక్షించేందుకు బిజెపి పొత్తు తొత్తు పార్టీలను ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఏ రవి పిలుపునిచ్చారు. శనివారం పాత దాచారంలో సిపిఎం మండల జనరల్ బాడీ సమావేశం శ్యామల లక్ష్మణరావు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో రవి మాట్లాడుతూ మే 13 జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి పొత్తు తొత్తు పార్టీలను ఓడించడంద్వారానేరాజ్యాంగాన్ని రక్షించుకోవడం మతసామరస్యాన్ని కాపాడుకోవడంజరుగుతుందన్నారు. ఎన్నికల్లో బిజెపి,టిడిపి,జనసేన వైసిపి పార్టీలను ఓడించడం ప్రతిఒక్కరు బాధ్యత అన్నారు. అందుకు సిపిఎం కార్యకర్తలు ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించడం కోసం సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. పోలవరం నియోజకవర్గంలో వడంబడుకల్లో భాగంగా కాంగ్రెస్ పోటీ చేస్తుందని అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలకు సృజన,లావణ్య గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి యర్రంశెట్టి నాగేంద్రరావు, సీపీఎం మండల కమిటీ సభ్యులు యర్నం సాయికిరణ్, భుయ్యాన శ్రీను,పట్ల లక్ష్మయ్య,షేక్ వలిపాషా,పులదాసు రమేష్, శాఖ కార్యదర్శులు, షేక్ ఖాసీం,కోట మోహన్ రావు,పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### వైసిపి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి

### - ఎమ్మెల్సీ జయమంగళ



**కలిదిండి,మేజర్న్యూస్:** మే 13న జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ పిలుపుని చ్చారు.శనివారం కలిదిండి మండలంసున్నంపూడిగ్రామంలోజయమంగళ పర్యటించి కైకలూరు అసెంబ్లీ వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఏలూరు పార్లమెంటు వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కారుమూరి సునీల్ కుమార్ యాదవ్లకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ విజయం చేకూర్చాలని ఎమ్మెల్సీ రమణ ప్రజలకు వివరించారు.ఏపీకిజగనన్ననుమరోసారిసీఎంను చేయాలనికోరారు. కార్యక్రమంలోనాయకులుసయ్యపురాజుగుర్రాజు,ముంగర నరసింహా రావు,మోకానాగరాజు, మాజీ సర్పంచ్ బొమ్మిడి రాజు, కొల్లాటి కొత్తరాజు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీల సంక్షేమం కోసం పాటుపడే వైసిపిని గెలిపించండి



**ఏలూరు,మేజర్న్యూస్:** ముస్లిం, మైనారిటీల సంక్షేమం వారి అభివృద్ధి కొరకు పాటుపడే ఏకైక పార్టీ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతూ నిచ్చి ఎంపి,ఎమ్ఎల్ఏ. అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని, రానున్న జగన్ మోహనరెడ్డి ప్రభుత్వం లో మరిన్ని మేలులు జరుగుతాయని,మాజీ ఉపముఖ్య మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆళ్ల నాని తెలిపారు. శనివారం ఎమ్ఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో 46 డివిజన్ కార్పొరేటర్ అయేషా సుల్తాన్ రియాజ్,పెంక్షన్ లైన్ మసీదు కమిటీ అధ్యక్షులు జిలాని బేగ్,కార్యదర్శి అబూబకర్, ఉపాధ్యక్షులు నవాబి,పెద్దలు అక్బర్,మాక్బుల్, తదితరులు కలసి,గతంలో తమ ప్రాంతంలో ముస్లిం షాజీ ఖానాస్థలంఏర్పాటుచేసి పునర్నిర్మాణం, మసీదుల అభివృద్ధి, స్మశానం అభివృద్ధి, ఉర్దు స్కూల్ అభివృద్ధి,సిమెంట్ రోడ్లు,మురికి కాలవల నిర్మాణం చేసి మా ప్రాంత అభివృద్ధి పరిచిన కృతజ్ఞతలు,అభినందనలు ముస్లిం పెద్దలు తెలియజేసారు. ఈ సందర్భంగా పెన్షన్ లైన్ ముస్లిం యువత ఆధ్వర్యంలో పలువురు తెలుగుదేశం పార్టీ నుండి ఆళ్ల నాని సమక్షంలో వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారిని పార్టీ ఖండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కో-అప్షన్ మెంబర్ ఎస్.ఎమ్. ఆర్. పెదబాబు,ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ గుడిదేశీ శ్రీనివాస్, కిలాడీ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# 37,067 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

### -జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి వెల్లడి



**ఏలూరు,మేజర్న్యూస్:** ఏలూరు జిల్లాలో నేటి వరకు 3,117 మంది రైతుల వద్ద నుండి 80.76 కోట్ల రూపాయల విలువైన 37,067 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి తెలిపారు. శనివారం ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత అధికారులతోటెలీకాన్ఫరెన్స్‌నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ళు ప్రక్రియ ప్రారంభించబడి ఇప్పటి వరకు 7,517 మంది రైతులకు చెందిన 67,273 మెట్రిక్ టన్నుల ధాన్యంను నమోదు చేసుకొనగా గ్రామ వ్యవసాయ సహాయకుల వారిచే షెడ్యూలింగ్ చేసే టెక్నికల్ సహాయకుని ద్వారా నమూనాలను సేకరించి తేమ శాతం,ఇతర నాణ్యతా ప్రమాణాలకు లోబడివున్న ధాన్యంను కొనుగోలు చేయడానికి అవసరమైన 75.70 లక్షల గోనె సంచులను,200 పైగా జిపిఎస్ పరికరం రవాణా వాహనం నేటి వరకు సమకూర్చడం జరిగిందన్నారు. జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయి పర్యవేక్షణ నిమిత్తం మండలాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు.ఫిర్యాదులు స్వీకరించుటకు జిల్లాస్థాయిలో కంట్రోల్ రూమ్ నెంబర్లు 08812-230448, 7702003584, 7569562076, 7569597910 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# కోర్టు భవనముల ప్రాంతంలో ఆరోగ్య అవగాహన సదస్సు



**నర్సాపురం,మేజర్న్యూస్:**ఎండాకాలంలో ఎండ తీవ్రత వల్ల వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన ఆరోగ్యపరమైన జాగ్రత్తలు గురించి న్యాయమూర్తులకు, న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి అవగాహన కల్పించుటకు మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఏరియా ఆసుపత్రి వారి సహకారంతో శనివారం కోర్టు భవనముల సముదాయంలో ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు.

అర్బన్ పిహెచ్‌సి డాక్టర్ పి.సోని ఎండాకాలంలో ఆరోగ్య పరంగా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరిస్తూ ఎండ సమయంలో ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు బయటకు రాకుండా ఇంటిపట్టున ఉండాలని సూచించారు. మంచినీళ్లు ఎక్కువగా తీసుకోవాలని, చలువ చేసే ఆహారాన్ని తినాలన్నారు. ఎండలో బయటకు రావాల్సి వస్తే కాటన్ దుస్తులు ధరించి, చెవులు, ముక్కు కు ఎండ తగలకుండా జాగ్రత్త వహించాలన్నారు. వడదెబ్బ తగిలి ఎవరైనా సొమ్మసిల్లి పడిపోతే చల్లని నీటితో వారి ముఖం చేతులు కడిగి, స్పృహ వచ్చాక దగ్గరలోని ఆసుపత్రికి తీసుకువెళ్ళాలని సూచించారు. న్యాయవాదులు అడిగిన పలు ఆరోగ్యపరమైన సందేహాలను డాక్టర్ నివృత్తి చేసారు.అనంతరం న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి బిపి డయాబెటిస్,హెచ్‌బి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నరసాపురం పదవ అదనపు జిల్లా జడ్జి సంస్థ ఛైర్మన్ పి విజయ దుర్గ, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఆర్ వరలక్ష్మి, అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కె శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చల్లా దానయ్య నాయుడు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్న వెంకన్నను దర్శించుకున్న అధికారులు





**ద్వారకాతిరుమల, మేజర్న్యూస్:** రాష్ట్ర దేవాలయాల్లో ప్రముఖ దేవాలయమైన చిన్న వెంకన్న ఆలయానికి శనివారం ఉదయం అడిషనల్ కమిషనర్ కట్ట సింహాచలం కుటుంబ సమేతంగా ఎన్నికల పరిశీలకులు అరవింద్, నితిన్ కురైన్, రోహిత్, ఆలయానికి విచ్చేశారు. వారికి తూర్పు గోపురం వద్ద ఆలయ అధికారులు పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకుగా బంగారు వాకిట ప్రవేశించి శ్రీ స్వామివారిలను అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.

అనంతరం ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి ప్రసాదాలను అందజేశారు. ఈ క్రమంలో ఆలయ ఏ ఈ ఓ మెట్టుపల్లి దుర్గారావు, సూపరెంట్ రమణ రాజు, ప్రోటోకాల్ సూపరెంట్ గోవాడ సుబ్రహ్మణ్యం, స్థానిక ఎస్సై సతీష్, సిబ్బంది, ఆలయ సిబ్బంది, ఉన్నారు.

# హెూం ఓటింగ్ సద్వినియోగం చేసుకోవాలి

### -దెందులూరు ఆర్వో,జేసి బి.లావణ్య వేణి



**ఏలూరు/ దెందులూరు, మేజర్న్యూస్:** పోలింగ్ కేంద్రా నికి వచ్చి ఓటు వినియోగించు కోలేనివారు హెూం ఓటింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని దెందులూరు అసెంబ్లీ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి,జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి చెప్పారు. పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకోలేని విభిన్న ప్రతిభావంతులు,నడవలేని పరిస్థితిలో ఉన్నవారు, 85 సంవత్సరాల వయస్సు దాటిన వృద్ధులు కోసం హెూం ఓటింగ్ ద్వారా ఇంటి వద్ద నుండి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కల్పించిందన్నారు. దీని కోసం అర్హులైన అభ్యర్థులు ఫారం-12 (డి) ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

ఫారం-12 (డి) ను సంబంధిత పోలింగ్ బూత్ స్థాయి అధికారి లేదా తహసీల్దార్ వారి కార్యాలయంలో ఏర్పాటు చేయబడిన హెల్ప్ డెస్క్ నుండి గాని పొంది ధరఖాస్తుని పూర్తిచేసి ఈనెల 23 వతేదీలోగా తిరిగి వారికి అందించాలన్నారు. దరఖాస్తులను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పరిశీలించి, అర్హతను పరిశీలించి అర్హత కలిగిన వారికి మే 2వ తేదీ నుండి 5వ తేదీ లోగా ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు ఇంటి వద్ద ఓటు వేయు అవకాశం కల్పించబడుతున్నారు.